:: "శ్రీమద్రామాయణం – బా ల కా ం డ – సకలసంపత్ప్రదం" ::

:: శ్రీ అన్నమాచార్యుల సంకీర్తన – 14.04.2023 ::

**01.** పల్లవి : ఈతడువో రాముడు ఏకాంగవీరుడు
ఏతలజూచినా తానె ఇరవుకొన్నవాడు ॥

॥ ఈతడువో ॥

**02.** చరణం : చిరుతప్రాయమునాడు శివుని విల్లువిరిచి
మెరసి సీతను పెండ్లాడి మించినవాడు
తరి పదునాలుగు వేల దానవుల నిమిషాన
జరసి తానొక్కడే చదిపిన వాడు ॥

॥ ఈతడువో ॥

**03.** చరణం : వోడక విల్లెక్కుపెట్టి ఉరకే ఒక్కమ్ముమన
ఏడు తాళ్ళుధరను కూలవేసినవాడు
జాడగా కొండలచేత జలనిధి గట్టించి
వేడుకతో లంకమీద విడిసిన వాడు ॥ ॥ ఈతడువో ॥

**.04.** చరణం : రావణ కుంభకర్ణాది రాకాసుల పరిమార్చి
ఈవల అయోధ్యాపట్నమేలిన వాడు
శ్రీవేంకటాద్రిమీదజేరి మాల్యవంతమున
వేవేలు చందములను వెలసినవాడు ॥ ఈతడువో ॥

\- - -